ప్రతి అక్షరం ప్రజాహితం

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం గురువారం 25 -4-2024 సంపుటి :1 సంచిక :240 పేజీలు : 4 వెల : 5-00

## రాయబరేలిలో ప్రియాంక దిగితే...

వరుణ్‌ను రెడీ చేసిన బిజెపి అధిష్టానం



2లో

## ఓటుకు కోట్లు కేసులో పారిపోయి తిరుగుతున్న నీచుడు బాబు"

ఓటుకు కోట్లు కేసులో పారిపోయి వచ్చింది అందుకేగా: మంత్రి బొత్స



2లో



## నేడు పులివెందులలో సీఎం జగన్ నామినేషన్

అమరావతి,ఏప్రిల్24 ఆంధ్రప్రగతి

: మొదట సిద్ధం సభలు. ఆ తర్వాత మేమంతా సిద్ధం పేరిట రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర. అది ముగిసే దశకు.. మూడో విడతలో బహిరంగ సభలు.. మొత్తంగా వైఎస్సార్సీపీలో ఫుల్ జోష్ కొనసాగుతోంది. పైగా మునుపెన్నడూ లేనంతంగా పొలిటికల్ ర్యాంప్ వాక్‌తో.. అదీ ఎన్నికల వేళ సరికొత్త ట్రెండ్ సెట్ చేశారు సీఎం జగన్. ఇప్పుడు నామినేషన్ వేసేందుకు ఆయన సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం జగన్ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం గన్నవరం నుంచి బయలుదేరి సీఎం జగన్.. ఉదయం 11 గంటల ప్రాంతంలో నామినేషన్ దాఖలు చేస్తారు. అంతకుముందు.. పులివెందులలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తారు.



# జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి

- అనకొండలా కొండలను మింగేశారు
- దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది
- ఎన్నికలు రాగానే నాటకాలు జగన్‌కు అలవాటు
- ఈసారి గులకరాయి డ్రామా ఆడాడు
- 4వేల వృద్ధాప్య పెన్షన్ ఒకటో తేదీనే ఇస్తాం
- ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి చేస్తాం
- మెగా డీఎస్సీపైనే తొలి సంతకం

నెల్లిమర్ల సభలో చంద్రబాబు ఘాటు విమర్శలు

వివరాలు 2లో

జగన్ పాలనలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. అధికారంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు.

## బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల రద్దు

- రాజ్యాంగం కూడా మార్చేస్తారు
-తిరుపతి కాంగ్రెస్ అభ్యర్థి చింతా మోహన్




తిరుపతి,ఏప్రిల్24 ఆంధ్రప్రగతి

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుందని,ఎస్సీ , ఎస్టీ , ఓబీసీ , మైనార్టీలకు రిజర్వేషన్లు రద్దవుతాయని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రల పట్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ సూచించారు. సొంత రాజ్యాంగం కోసం మోడీ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటు హక్కుతో బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. భారతదేశం ఏమైపోతుందోనన్న ఆందోళన అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోందన్నారు, ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైందని, ఈసారి బీజేపీ ప్రతిపక్ష స్థానానికి

- మిగతా 2లో పేజీలో

# దానం గెలుపు ఖాయం

## కేంద్రంలో మంత్రి కూడా ఖాయం

### సికింద్రాబాద్ ప్రచారంలో సీఎం రేవంత్ వెల్లడి

కిషన్ రెడ్డి గెలిచినా చేసిందేమీ లేదు

హైదరాబాద్‌కు వరదలొస్తే కానరాని మంత్రి



హైదరాబాద్,ఏప్రిల్24ఆంధ్రప్రగతి

సికింద్రాబాద్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న రేవంత్... సికింద్రాబాద్ లో ఏ పార్టీ గెలిస్తే కేంద్రంలో అదే పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో దానం నాగేందర్ గెలిస్తే కేంద్రంలో కీలక పదవి ఇప్పించే భాద్యత తనదేనన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. జంట నగరాలు వరదల్లో మునిగితే కిషన్ రెడ్డి ఎక్కడికిపోయారని అన్నారు. కేంద్రం నుంచి కిషన్ రెడ్డి పైసా వరద సాయం తేలేదన్నారు

మిగతా 2లో



# టిడిపి కూటమికి షాక్

## వైసిపిలో చేరిన కీలక నేతలు

### కండువా కప్పి ఆహ్వానించిన జగన్

శ్రీకాకుళం,ఏప్రిల్24ఆంధ్రప్రగతి

జనం అంతా జగన్ వెంటే.. మేమంతా సిద్ధం యాత్రతో ఈ విషయం మరోసారి స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే రాజకీయంగానూ అధికార పార్టీ మరింత బలపడుతోంది. కూటమికి షాకిస్తూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు.తాజాగా బస్సు యాత్రలో భాగంగా బుధవారం ఉదయం ఎచ్చర్ల నియోజకవర్గం అక్కివలస నైట్ స్టే పాయింట్ వద్ద సీఎం జగన్ సమక్షంలో ప్రతిపక్షాలకు

- మిగతా 2లో పేజీలో

# జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహి

విజయనగరం,ఏప్రిల్24 జగన్ పాలనలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. అధికారంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో తెదేపా, జనసేన నిర్వహించిన ఉమ్మడి ప్రచార సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.4వేలు చొప్పున వృద్ధాప్య పింఛను ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దే అందిస్తామని ప్రకటించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక నాటకం ఆడటం జగన్‌కు అలవాటుగా మారిందని, ఈసారి గులకరాయి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లిమర్లలో కొండలన్నీ వైకాపా అనకొండ మింగిసింది. మేం వచ్చిన వెంటనే ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి చేస్తాం. అతిపెద్ద ఇండస్ట్రియల్ హబ్‌గా ఈ ప్రాంతం తయారవుతుంది. మా సభలకు వస్తున్న స్పందన చూసి వైకాపా నేతల్లో ఆందోళన మొదలైంది. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైకాపా నేతలకు డిపాజిట్లు రావు. వైకాపా పాలనలో 160 దేవాలయాలపై దాడులు చేశారు. ఈ ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టు తెచ్చారా? ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేశారా? ఉత్తరాంధ్ర బాగు కోసమే భోగాపురం



విమానాశ్రయం తెచ్చాం. మేం ఉంటే భోగాపురం ఎయిర్‌పోర్టు ఇప్పటికే పూర్తయ్యేదని చంద్రబాబు అన్నారు. ఒక్కచాన్స్‌తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి.. వైఎస్ జగన్ చరిత్ర హీనుడుగా మిగిలిపోయాడు. ఎంతో మంది నిరుద్యో గులు ఉపాధి లేక రోడ్డున పడ్డారు. వైసీపీ పాలనలో వలసలు మరింత పెరిగాయి' అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే వలసలు నివారిస్తామని.. ఉపాధి మార్గాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నదుల అనుసంధానం తన కల అని.. వంశధార, బ్యారేజీ తదితర ప్రాజెక్టు లను పూర్తిచేసి ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తామని స్పష్టం చేశారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీని తరిమి కొట్టి.. సైకోను సాగనంపాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో





సర్వనాశనమైన రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ తీరును, ఆ పార్టీ నేతల అక్రమాలను తూర్పారబట్టారు. తాము అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి పనులను, అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు చాలా నష్టపో యారు. వారిని లిక్కర్ షాపుల్లో కాపలాపెట్టారు. బదిలీలు కూడా సక్రమంగా చేపట్టలేదు' అని చంద్రబాబు పేర్కొన్నారు

## రాయబరేలిలో ప్రియాంక దిగితే...

లక్నో,ఏప్రిల్24: ఉత్తరప్రదేశ్‌లోని హై ప్రొ÷ల్ సీట్లలో ఒకటైన రాయ్‌బరేలీ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయాన్ని అటు కాంగ్రెస్ గానీ, ఇటు బీజేపీగానీ ఇంకా వెల్లడించలేదు. అయితే ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రియాంకకు పోటీగా నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన వరుణ్‌గాంధీని ఎన్నికల బరిలోకి దించాలని బీజేపీ నిర్ణయించింది. రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వరుణ్‌గాంధీకి బీజేపీ తాజాగా ఆఫర్ ఇచ్చిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వరుణ్ తన సోదరి ప్రియాంకా గాంధీపై ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం అడిగారని సమాచారం. రాయ్‌బరేలీ అభ్యర్థుల ప్యానెల్‌లో వరుణ్ గాంధీ పేరును కూడా బీజేపీ కేంద్ర నాయకత్వం చేర్చినట్లు సమాచారం.

రాయ్‌బరేలీ సీటు కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరొందింది. ఈసారి సోనియా గాంధీ రాజ్యసభకు వెళ్లడంతో ప్రియాంక గాంధీ ఇక్కడి నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో వరుణ్‌గాంధీని రంగంలోకి దించితే కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఎదురవుతుందని బీజేపీ అంతర్గత సర్వేలో వెల్లడైంది.

## ఏపీలో వాలంటీర్ల రాజీనామాల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ



అమరావతి, ఏప్రిల్ 24: ఏపీలో వాలంటీర్ల రాజీనామాల పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికలయ్యే వరకు ఆమోదించకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు 62 వేల మంది రాజీనామా చేశారని కోర్టుకు న్యాయవాది తెలిపారు. 900 మందిపై చర్యలు తీసుకున్నామని కోర్టుకు ఈసీ న్యాయవాది తెలిపారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచామని ఈసీ న్యాయవాది వెల్లడించారు. రాజీనామాలు ఆమోదిస్తే వైసీపీకి అనుకూలంగా ఉంటారని పిటిషనర్ న్యాయవాది వాదించారు. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి విస్తృత అధికారాలున్నాయని పిటిషనర్ న్యాయవాది పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు అధికారాలను వినియోగించవచ్చన్న న్యాయవాది తెలిపారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఈసీకి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

## పాత కేసులో కొత్త చిక్కులు



అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ పాత కేసులో కొత్త చిక్కులు ఎదుర్కొంటున్నారు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హష్ మనీ కేసు ఆయన మెడకు చుట్టుకుంటోంది. గత ఎన్నికల్లో ఆయన మోసానికి పాల్పడ్డారని ప్రాసిక్యూషన్ వాదిస్తుండగా.. ఇది కుట్ర అంటూ ఎదురుదాడి చేస్తున్నారు ట్రంప్ .అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మోసానికి పాల్పడ్డారా..?అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ తరపున మరోసారి అధ్యక్ష ఎన్నికల బరిలో దిగిన డొనాల్డ్ ట్రంప్‌నకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. పోర్న్‌స్టార్‌తో అనైతిక ఒప్పందం కేసులో ఆయన చుట్టూ బలంగా ఉచ్చు బిగిస్తోంది. ఈ వ్యవహారంతో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మోసానికి పాల్పడ్డారన్నది ప్రాసిక్యూషన్ వాదన. స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు ఇచ్చి అఫైర్‌ను కప్పిపుచ్చిన ట్రంప్! 2016 ఎన్నికల ప్రచార సమయంలో.. శృంగార తార స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు ఇచ్చి ఆమెతో శారీరక సంబంధాన్ని బయటకు రాకుండా అనైతిక ఒప్పందం చేసుకున్నాడనే ఆరోపణలు ఎదుర్కొం టున్నారు ట్రంప్.

## టిడిపి కూటమికి షాక్

(మొదటి పేజి (తరువాయి)





సంబంధించిన కొందరు నేతలు తమ అనుచరగణంతో సహా వైఎస్సార్‌సీపీలో చేరారు. వీళ్లలో పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మాజీ జడ్పీటీసీ లోలుగు లక్ష్మణరావు, అలాగే పార్వతీపురం నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నేత, మహిళా కమిషన్ మాజీ సభ్యురా లు కొయ్యాన శ్రీవాణిలు ప్రముఖంగా ఉన్నారు. పలాస నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, ఆమె కుమార్తె శిరీషలు వైఎస్సార్‌సీపీలో చేరారు. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజ కవర్గం భారతీయ జనతాపార్టీకి చెందిన మాజీ మంత్రి పెద్దింటి జగన్మోహనరావు, ఆయన కుమా రుడు పెద్దింటి రామస్వామినాయుడు జాఖీఅఖ కండువా కప్పుకున్నారు. ఎచ్చర్ల నియోజక ́వర్గం రణస్థలం ఎంపీటీసీ మజ్జి గౌరి, టీడీపీ ఉపాధ్య క్షుడు మజ్జి రమేష్, మాజీ ఎంపీపీ గొర్లి విజయకు మార్, సీనియర్ నేత రామారావులు వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం జగన్ వాళ్లకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు తాము సిద్ధం అని ప్రకటించారు.

## దానం గెలుపు ఖాయం.. కేంద్రంలో మంత్రి కూడా ఖాయం

(మొదటి పేజి (తరువాయి)

సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని.. కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారాస అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే. పరువు తీయడానికే అతడిని సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారు. పద్మారావు నామినేషన్‌కు కేటీఆర్, కేసీఆర్ ఎందుకు రాలేదన్నారు. ఆయనకు వాళ్లు మద్దతు ఇవ్వడంలేదు. సికింద్రాబాద్ టికెట్‌ను భాజపాకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే. మత సామరస్యాన్ని కాపాడింది మా పార్టీ. భారాసకు ఓటేస్తే మూసీ కాలువలో వేసినట్లే. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. దేవుడిని ప్రధాని మోదీ బజారులోకి తీసుకొచ్చారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో నెగ్గాలని భాజపా చూస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

గ్రేటర్ సిటీకి మెట్రో, కృష్ణా గోదావరి నీటిని తెచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ సికింద్రాబాద్ టికెట్ ను బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ పద్మారావును ఓడించి కవితకు బెయిల్ తెచ్చుకుంటారని విమర్శించారు. పద్మారావు నామినేషన్ కు కేసీఆర్, కేటీఆర్ ఎందుక రాలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి లాభం జరుగుతుందన్నారు.

బస్తీలు బాగుపడాలంటే కాంగ్రెస్ కు ఓటెయ్యాలని చెప్పారు. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ కు ఓటేస్తే మూసీ మురికి వాడలో వేసినట్లేనని విమర్శించారు. నిరుద్యోగులను ,రైతులను ప్రధాని మోసం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏటా 20 లక్షల జాబ్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు.

ఓటమి భయంతో మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మతసామరస్యం వెల్లివిరిసిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందాలంటే మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సికింద్రబాద్ లో దానం నాగేందర్ ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో అంజన్ కుమార్ యాదవ్, నాగేందర్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేసన్ల రద్దు

(మొదటి పేజి (తరువాయి)

పరిమితమవుతుందని అన్నారుమేకప్ లేనిదే మోదీ బయటకు రారని, ఆయన మేకప్ ఖర్చురోజుకు రూ.20 వేలు అవుతుందని చింతామోహన్ అన్నారు. రాష్ట్రంలోని టీడీపీ , వైసీపీ పార్టీలు మోదీ, అమిత్ షా జేబులోకి వెళ్లిపోయాయని విమర్శించారు. రాబోయే పదిహేను రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు, దేశ ప్రజలు విజ్ఞతతో, వివేకంతో, ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఓటు వేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల గాలి వీస్తోందన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చింతామోహన్ అన్నారు. రైతుల పండించే పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేస్తామని, ప్రతి నిరుపేద మహిళలకు ఉచితంగా సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులకు రూ. 30 వేలు, పీజీ విద్యార్థులకు రూ. 40వేలు స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చింతామోహన్ పేర్కొన్నారు.

## మూగబోయిన మైకులు..

మరికొద్ది గంటల్లో రెండో దశ పోలింగ్

న్యూఢిల్లీ,సాక్షి: రెండో విడత లోక్‌సభ ఎన్నికల సంగ్రామానికి రంగం సిద్ధమైంది. 13 రాష్ట్రాల్లోని మొత్తం 88 స్థానాల్లో ఓట్ల పండుగకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. రాహుల్ గాంధీ, శశి థరూర్, హేమామాలిని తదితరులు సెకండ్ ఫేజ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. లోక్‌సభ ఎన్నికల రెండో దశ ప్రచారానికి బుధవారం(ఏప్రిల్24) సాయంత్రం తెరపడింది. దాదాపు నెల రోజులుగా హోరెత్తిన మైకులు మూగబో యాయి. దేశవ్యాప్తంగా మొత్తం 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనుండగా.. శుక్రవారం(ఏప్రిల్26) రెండో దశ పోలింగ్ జరగనుంది. 13 రాష్ట్రాల్లోని మొత్తం 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది ఎన్నికల కమిషన్.

## ఓటుకు కోట్లు కేసులో పారిపోయి తిరుగుతున్న నీచుడు బాబు"

విశాఖపట్నం: నువ్వెంతో, నీ బతుకెంతో వేలం పెట్టి చూసుకో చంద్రబాబూ..? అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రాజకీయాల్లో నేతల తలలపై రూపాయి పెట్టి విలువ కట్టడమే నీ బతుకు.. ఓటుకు కోట్లు కేసులో పారిపోయి తిరుగుతున్న నీచుడు బాబు" అంటూ దుయ్యబట్టారు.

బుధవారం ఆయన మీడి యా సమావేశంలో మాట్లాడుతూ.. ఓటమి నీ కళ్ల ముందు కనిపిస్తుంటే.. నీ నోటికి అడ్డూఅదుపూ ఉండదా..?. విశాఖ రాజధానిగా సమర్థించని నువ్వు ఉత్తరాంధ్రపై నంగనాచి కబుర్లా..?. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా జగన్ ఆలోచనలు ఉన్నాయి. ప్రజా నాయకుడు జగన్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడటం మర్యాద కాదు" అంటూ మంత్రి హితవు పలికారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఇంకా ఏమన్నారంటే..ఓటమి తెలిసే.. చంద్రబాబులో అసహనంచంద్రబాబు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు. ఆయన భాష, మాట్లాడే తీరును చూస్తే ప్రజలు అసహ్యించుకుంటున్నారు. రాజకీయం అనుభవ శాలిగా చెప్పుకుంటూనే కంట్రోల్ తప్పి మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రిని పట్టుకుని నెత్తిమీద అర్ధరూపాయి పెడితే దమ్మిడీకి కొనరంటున్నాడు. స్పీకర్‌నైతే రకరకాల పేర్లతో పిలుస్తాడా..? అసలెందుకు అంత సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడు..? రాజకీయాల్లో ఎన్నికలు వస్తూపోతూ ఉంటాయి. నాయకులుగా గెలుస్తాం. ఓడతాం.. అయితే, తాను, తన కూటమి ఓడిపోబోతుందని తెలిసి అంత సహనం కోల్పోయి నోటికేదొస్తే అది మాట్లాడితే ప్రజలు హర్షిస్తారా..?

అతను ఏమనుకుం టున్నాడు.? ప్రజలు ఛీకొట్టే విధంగా మాట్లాడటానికి అతను సిగ్గుపడాలి. వెన్నుపోటు రాజకీయాల్లో నీకన్నా నీచుడెవడు..?నీచుడంటే ఎవరు..? పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి అతని అధికారం లాక్కుని.. పార్టీని, పార్టీ జెండాను హస్తగతం చేసుకున్నోడు ఏమవుతాడు..? ఆ మామ తాలూకూ చావుకు కారణమైన వాడివి నువ్వు.. మరి, నిన్నేమని సంభోధించాలి..? నీచుడనాల్నా.. అంతకన్నా పెద్ద మాట ఇంకేమైనా ఉందా..? దీనికి చంద్రబాబే సమాధానం చెప్పాలి. ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు..

రాజకీయ నేతల తలల మీద ఎంత పెట్టాలో.. ఏ రకంగా వాళ్లను కొనాలో.. బేరాలకు లొంగే నేతల గురించి కొలమానం నీకు తెలుసు. అంతమాత్రానా అందర్నీ వేలం పెడతానంటే ఎలా కుదురుతుంది..?

మరి, నీకు అంత సామర్థ్యం ఉండబట్టే కదా.. హైదరాబాద్ నుంచి ఇక్కడకు పారిపోయి వచ్చింది..? ఓటుకు కోట్లు కేసులో నువ్వు చేసింది ఇదేనని అందరికీ తెలుసుకదా..? అతెందుకు.. అసలు, నీ తల మీద ఉన్న విలువెంతో నీకు తెలుసా..? నువ్వొక చెల్లని కాసు అనేకదా.. నిన్ను 2019లో ప్రజలు ఓడించి మూలన కూర్చొబెట్టారు.

అలాంటి నువ్వు.. ప్రజా మద్దతుతో రాష్ట్రంలో 151 స్థానాలతో ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్‌రెడ్డి గారిని పట్టుకుని వేలం వేస్తానంటావా..? ఆ మాట అనడాని కి నీకు సిగ్గుగా అనిపించలేదా..? నీ మాట్లాడే తీరును, భాషను, సహనం కోల్పోయి ఏ విధంగా ప్రవర్తిస్తున్నావనేది ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

# ప్రజలకు మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

**-శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి చేశారని, మంచి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని మరోసారి గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కోరారు. బుధవారం 36 వార్డు కౌన్సిలర్ నాగిని రవి సింగిరెడ్డి,ఆధ్వర్యంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన కాలంలో నంద్యాల నియోజక వర్గంలో నాడు నేడు క్రింద పాఠశాలల పునర్ వైభవం, పార్క్ లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, గ్రామాలలో సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు, మిల్క్ కేంద్రాలు, నంద్యాల నుండి హైదారాబాద్ వరకు నేషనల్ హై వే, నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు నేషనల్ హై వే నిర్మాణం, నంద్యాలలో టీటీడీ ఏసీ కల్యాణ మండపం నిర్మాణం, ఇలా ఆనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, వీటన్నిటినీ కేవలం 3సంవత్సరాల కాలములో చేపట్టానని గర్వంగా చెబుతున్నామని తెలిపారు. తాను ఒక సాదారణ ఎంఎల్ఏ గా ఉండి ఇంత మేర అభివృద్ధి సాధించానని, ఐతే తన ప్రత్యర్థి టీడీపీ నేత ఫరూక్ 21సంవత్సరాలు అధికారం చేపట్టినప్పటికీ నంద్యాలకు చేసింది, ఎమీ లేదన్నారు. వాస్తవాలు మాట్లాడితే... తనపై కోపం వ్యక్తం చేస్తూ పరుష పదజాలంతో మీసం ఉంటే, మగాడివి అయితే అంటూ మాట్లాడటం ఈ పెద్ద మనిషి వ్యవహారం అన్నారు. తానేంటో తన మగ తనం ఏంటో చేసి చూపించానని, ప్రజలకు ఇవ్వాల్సిన ఇళ్లస్థలాలపై కోర్టులకు వెళ్లారని, మెడికల్ కళాశాల నిర్మాణం ఆపేందుకు కోర్టులకు వెళ్లారని, బొగ్గులై ప్రాంతంలో పేదలకు ఇవ్వాల్సిన ఇళ్లస్థలాలపై కోర్టులకు వెళ్లారని వీటన్నింటిపై తాను కోర్టులలో గెలిచి తన సత్తా ఏంటో తన మగతనం ఏమిటో నిరూపించుకున్నానని పేర్కొన్నారు. ఫరూక్ ఒక పెద్ద మనిషిగా వ్యవహరించాలని హితవు పలికారు. తాను ఎమ్మెల్యేగా ఉంటూ గడపగడపకు 221 రోజులు ప్రజల మధ్యలో అనేక గంటల పాటు ఎండ వాన లెక్కచేయకుండా ప్రజల కోసం కష్టపడ్డానని తెలిపారు. అయితే టిడిపి అభ్యర్థి ఫరూక్ తాను అధికారంలో ఉన్న కాలంలో ఏనాడైనా ప్రజల కోసం ప్రజల వద్దకు వెళ్లారా అని సూటిగా ప్రశ్నించారు. ఆఖరి ఎన్నికలు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని ఫరూక్ ప్రజలను అడుగుతున్నారని, ప్రజలు ఆయనను ఒక్కసారి అవకాశం కల్పిస్తే మరోసారి మీ వద్దకు రారని, కేవలం ఓట్లకు మాత్రమే మీ వద్దకు వచ్చి మోసపు మాటలను చెప్పి ఓట్లను దండుకుంటారని నమ్మవద్దని తెలిపారు. ఇదే ఆఖరి సారి పోటీ చేస్తున్నానని చెబుతున్న ఫరూక్ అలాగే చంద్రబాబు నాయుడు ప్రజల కోసం చేసేది ఏమీ లేదన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన కాలంలో జగనన్న సీఎంగా కరోనా కష్టకాలంలో ప్రజల ఆరోగ్యానికి వేల కోట్లు ఖర్చు పెట్టారని, అలాగే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించి చేయూత ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు.. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం చేస్తూ రాష్ట్రం అప్పుల్లోకి నెడుతున్నాడని, ప్రజలను సోమరి పోతులను చేస్తున్నారని ప్రచారం చేయడం జరిగింది. అయితే నేడు ఎన్నికల వేళలో ఇదే చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వచ్చి జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలను ఇస్తానని చెప్పడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. మే 13 తేదీ జరగనున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జగనన్న ప్రభంజనం వస్తుందని, నంద్యాలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో నంద్యాలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోచ బ్రహ్మానంద రెడ్డి పోటీలో ఉన్నారని మీ అందరి ఆశీర్వాదాలను అందించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించాలని కోరారు.

# 36వ వార్డులో టిడిపి నుండి వైసీపీలో చేరిన 50 కుటుంబాలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
నంద్యాల పట్టణంలో రోజురోజుకు టిడిపి నుండి చేరికల పరంపర నరసాగుతుంది 36 వార్డులో జయప్రకాశ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోమధుకుమార్, రాము, శ్రీరాముడు, జయ రాముడు, జక్కలు, రామ మదిలేటి, మధు, నరసయ్య, శ్రీను, మద్దిలేటి వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధిని ఎన్ని కష్టాలు వచ్చినా వదిలివేయకుండా ప్రజలకు అందించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని నంద్యాల అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తున్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి మీరంతా అండగా నిలిచి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు అదేవిధంగా నంద్యాలలో ఉన్న తెలుగుదేశం నాయకులు అధికారం కోసం మాత్రమే ప్రజల వద్దకు వస్తారని వారిని నమ్మాల్సిన అవసరం లేదని ప్రజలకు మంచి చేస్తున్న వారిని ఆశీర్వదించి నంద్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు నంద్యాల వైసీపీ అభ్యర్థులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డిని మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

# నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..!

-ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తా.

-అహర్నిశలు శ్రమిస్తా...
నంద్యాల ప్రజల మనసు గెలుస్తా.

-శ్రీరామ్ నగర్ , పసురపాడు ఎన్నికల ప్రచారంలో ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో గెలుపొందాక నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రం మొత్తమ్మీద ఆదర్శంగా అభివృద్ధి చేస్తా, ఎన్నికల తర్వాత పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిస్తానని గోస్పాడు మండలం శ్రీరాంనగర్ , పసురపాడు టిడిపి నాయకులు పేరయ్య , లక్ష్మారెడ్డి , వెంకటేశ్వర్లు , పుండరీకాక్ష రెడ్డి , పసురపాడు తులసి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారం కు గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు, టిడిపి రాష్ట్ర యువనాయకుల ఎన్ఎండి ఖలీల్ తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రాబోయే అయిదేళ్లలో నంద్యాల నియోజకవర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతా, ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని . అహర్నిశలు శ్రమించి నంద్యాల నియోజకవర్గ ప్రజల మనసు గెలుస్తానన్నారు
20 సంవత్సరాలుగా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన వారు నేను చేసిన సంక్షేమ కార్యక్రమాల్లో పదోవంతు కూడా చెయ్యలేదన్నారు . పరిశ్రమలు రప్పించి యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తామని . రాష్ట్రం మొత్తమ్మీద అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా సంకల్పం అన్నారు నంద్యాల రూపురేఖలు మార్చి నెం.1గా తీర్చిదిద్దే బాధ్యత నాది. అత్యధిక మెజారిటీతో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్ ని) , ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి ని గెలిపించాలన్నారు ఎంత ఎక్కువ మెజారిటీ ఇస్తే అంత గట్టిగా పోరాడి నియోజకవర్గానికి నిధులు తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , రమణారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , సుబ్బారెడ్డి , కాశయ్య మరియు గోస్పాడు మండలం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి రమాదేవి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఏప్రిల్ 24:
నంద్యాల మండలం మునగాల గ్రామంలో బుధవారం వైఎస్సార్సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఉషేన్ రెడ్డి, నాగపుల్లయ్య (బర్నబాస్) ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు పూలమాలలతో హారతులతో ఘన స్వాగతం వలికారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి రమాదేవి మాట్లాడుతూ...నంద్యాలలో గత 25 సంవత్సరాలుగా శిల్పా సేవాసమితి ఏర్పాటు చేసి అనేక సేవాకార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. అలాగే మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి హయాంలో నంద్యాలను ఎంతో అభివృద్ధి చేశారని, తన కుమారుడు శిల్పా రవి చంద్ర కిషోర్రెడ్డి ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన నాటి నుండి నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధవహించి ఇటు పట్టణాన్ని, గ్రామాలను సమానంగా అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన చేశారని తెలిపారు. నంద్యాల ప్రజల చిరకాల కోరిక అయిన నంద్యాల జిల్లాను, మెడికల్ కళాశాలను, శాశ్వత నీటి సదుపాయాలను, పార్క్ లను, గ్రామాల్లో ప్రజలు త్రాగునీటి సౌకర్యాలను, రోడ్లు, డ్రైన్లు, సచివాలయాలు, ఇలా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలు చేరువయ్యారని, తెలిపారు. ఇంత మంచి పనులు చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ని అలాగే ఎంపీ అభ్యర్థి కోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నంద్యాల అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ విజయానికి బాటలు.

**-ఎమ్మెల్యే సతీమణి నాగిని రవి సింగారెడ్డి**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలో అలాగే నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలని ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 33వ వార్డులో కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, వార్డు ఇంచార్జి ఎద్దు రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ...నంద్యాల నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సందర్భంలో 2సంవత్సరాలు కరోనా కాలంతో ఇబ్బందులు పడ్డామని, మిగతా 3 సంవత్సరాల్లో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి సంద్యాలలో తనదైన ముద్రను వేశారన్నారు. నంద్యాల మెడికల్ కళాశాల, ఐటీఐ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, సూపర్ స్పెషాలిటీ హాస్పెటల్ నిర్మాణం, సచివాలయాలు, ఆర్బీకేలు, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ప్రజల మౌలిక వసతుల కల్పన చేపట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసిన, కష్టాలలో అండగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని, అమూల్యమైన ఓట్లను వేసి నంద్యాలను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ మనోజ్, ప్రవీణ్ ,శేఖర్, ప్రసన్నారావు, మరియు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అదే సమస్యలు... అవే బాధలు!!

-శిల్పా పాలనలో కష్టాలు, కన్నీళ్లే !!

నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. -టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
నంద్యాల నియోజకవర్గంలో ఏ వార్డులో చూసిన ఏ గ్రామంలో చూసినా అదే సమస్యలు.. అవే బాధలు ప్రజలను వెంటాడుతు న్నాయని నంద్యాల టౌన్ 13వ వార్డు నాయకులు మాజీ కౌన్సిలర్ మధు సాయి ఆధ్వర్యంలో టేక్కే మరియు టేక్కే మార్కెట్ యార్డ్ ఎదురుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్ విమర్శించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ ఎండి ఖలీల్ మాట్లాడుతూ 20 ఏళ్లు శిల్పా కుటుంబ పాలనలో నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ పర్యటించినా డ్రైనేజీ, కాలువలు, స్మశాన వాటికలు, విద్యుత్ దీపాలు, రేషన్, ఫించన్లు, ఇంటి పట్టాలు, తాగునీరు సమస్యలు పై ప్రజలు ఏకరువు పెడుతున్నారని అన్నారు. మరో పక్క ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని వెల్లడించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, మైనింగ్, ఇసుక మాఫియాలు రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు.

ఈసారి ఎన్నికల్లో శిల్పా కుటుంబాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎలాంటి అవినీతి మచ్చ లేని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఒక్క అవకాశం ఇద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాల వీరయ్య , చిలకల వెంకటేశ్వర్లు , అనుముల పుల్లయ్య , రాధాకృష్ణ ,సుధాకర్, రామకృష్ణ ,రమణ ,హరినాథ్ చౌదరి జనసేన నాయకులు షబ్బీర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుంది

-వైయస్ జగన్మోహన్ రెడ్డి మాయమాటలు ప్రజలు నమ్మరు.
-అఖిలమ్మ లో శోభమ్మను చూడండి.
-భూమా కుటుంభం కార్యకర్తలకు భరోసా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అ ఖ ం డ ి వ ి జ య ం సాధిస్తుందని,వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని నంద్యాల పార్లమెంటు బిజెపి కో ఆర్డినేటర్ అభిరుచి మదు పేర్కొన్నారు.పొత్తులో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని బోయిల కుంట్లా,చెన్నూరు,ఇసుకపల్లి ప్రాంతాల్లో ఆళ్లగడ్డ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిల మ్మ పిలుపు మేరకు ప్రచారంలో పాల్గొన్నారు.గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలికారు.గ్రామాల్లో పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు.మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి హారతులు ఇచ్చి ఆశీర్వదించారు.కొందరు మహిళలు నిన్ను చూస్తుంటే శోభమ్మ వచ్చి పలకరించినట్టుగా వుందని ఆప్యాయంగా పలకరించారు.భూమా కుటుంబ చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో జరిగిందని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని అన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాయ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.కేంద్రం ఇచ్చిన పథకాలు నేనే ఇస్తున్నానని స్టిక్కర్లు అతికించుకొని ప్రజలను మోసం చేశారని అన్నారు.వైసిపి ప్రభుత్వ హయంలో అభివృద్ధి భూతద్దం పెట్టి వెదికినా కనిపించడం లేదన్నారు.వేసవికాలం గుక్కెడు మంచినీళ్లు దొరకవు కానీ,మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతుందని ఎద్దేవా చేశారు.ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా కుటుంభం చేసిన అభివృద్ధి తప్పా ఏమి కనిపించడం లేదన్నారు.భూమా కుటుంభం అంటేనే కార్యకర్తలకు భరోసా అన్నారు.గ్రామాల్లో ఎక్కడ చూసినా అఖిల మ్మ ను చూసినవారందరు శోభ మ్మ గుర్తుకు వస్తుందని చెప్పడం ఇంతకన్నా అదృష్టం ఎవరికి దక్కుతుందని అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో అఖిలమ్మ ను భారీ మెజారిటీ తో గెలిపించి భూమా కుటుంభం రుణం తీర్చుకోవాలని అన్నారు.

# పరిశ్రమల కోసం మెరుగైన పాలసీ తీసుకువస్తాం!

-మన ప్రాంతంలోనే బిడ్డలకు ఉద్యోగాలు కల్పిస్తాం.

-అధిక ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామంలో ఓబుల్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరగా ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పర్యటించి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో లో ఉన్న సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. వీరి వెంట రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇంకెన్నాళ్లు పక్క రాష్ట్రాలకు వెళ్లి బతుకుతాం, మన రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి మనబిడ్డలకు స్థానికంగా పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటు విషయంలో మెరుగైన పాలసీ తీసుకువస్తాం. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయన్నారు . దీంతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు . అందుకు అనుగుణంగా పనిచేస్తాం. ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది. నంద్యాల రూపురేఖలు మార్చడానికే నేను వచ్చా. ఆనాడు హైదరాబాద్ లో చంద్రబాబునాయుడు హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కంప్యూటర్లు అన్నం పెడతాయా అని హేళన చేశారు. నేడు 15 లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే అమరావతిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు . అదేవిధంగా గ్రామాల్లో సమస్యలను కూడా పరిష్కరించాలి. ఆయా గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరు మన రాష్ట్రాన్ని, మన నియోజకవర్గాన్ని, మన పార్లమెంట్ ను అభివృద్ధి చేస్తారో ఆలోచించి రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని ఎన్ఎండి ఫరూక్ కోరారు. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఎక్కువ ఉద్యోగాలిచ్చే సంస్థలకు ప్రోత్సాహకాలు, అవసరమైన అన్ని సహాయ, సహకారాలు రాబోయే ప్రజాప్రభుత్వంలో తాము అందిస్తామని ఫరూక్ చెప్పారు. అలాగే అందరూ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి , మనోహర్ రెడ్డి , శివరాం రెడ్డి , హుస్సేన్ రెడ్డి , మరియు గోస్పాడు మండలం నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 24వ వార్డుకు చెందిన టీడీపీ మరియు కాంగ్రేస్ పార్టీ నుండి వైసీపీలో చేరిక.

-రోజు రోజుకు వైసీపీలోకి చేరుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు
-తమ భవిషత్తు వైసీపీతోనే అంటున్న కార్యకర్తలు




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:నంద్యాల నియోజ కవర్గంలో రోజు రోజుకు టీడీపీ పని ఇక అయిపోఒందన్న పరిస్థితి కనబడుతున్నది. ప్రతి రోజు వందలాది మంది వైఎస్సార్సీపీ పార్టీ విధి విధా నాలు, సంక్షేమం, అభివృద్ధి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాలన, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన టీడీపీ మరియు కాంగ్రేస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలు తమ భవిషత్తు ఇక వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీలో ఉందన్న నమ్మకంతో టీడీపీని మరియు కాంగ్రేస్ పార్టీని వీడి వైఎస్సార్ పార్టీలో చేరుతున్నారు. బుధవారం పట్టణంలోని 24వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్తలు మరియు కాంగ్రేస్ పార్టీ వారు పెద్ద ఎత్తున్న వార్డు ఇంచార్జి షేక్ రహంతుల్లా ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి సమక్ష్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. మేనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మనందరెడ్డిని గెలిపించాలని కోరారు.అబ్దుల్ రావుఫ్ (కాంగ్రెస్ మైనార్టీ సెకరటరీ) అబ్దుల్ జబ్బారనూర్ బాషా హనీఫ్,, రఫి, యాసిన్, హనీఫ్, ఉసేన్, జుబెర్, మహమ్మద్ హసిఫ్, బాషా, రసూల్, అబ్దుల్ , ఖాజా మొద్దిన్, అసిఫ్, అబ్దుల్ షరీఫ్, షెక్ష, మహమ్మద్, ఖాజా,కమలమ్మ, వేదవతి, చందు , మహబూబ్ బాషా, హాకున్, జుబేర్, బాషా, షఫీ, ఇబ్రహీం, నూర్, సుభాన్, ఖాజాహుసేన్, గౌసెల్ అజం, మున్న, అబ్దుల్ సుభాని, అబ్దుల్ షరీఫ్ మరియు 100 కుటుంబాలు చేరారు.

# "మై ఫస్ట్ ఓట్ ఫర్ ఫరూక్ సార్ కే " అంటున్న యువత.

-12వ వార్డు కౌన్సిల్ శ్యాంసుందర్ లాల్ ఆధ్వర్యంలో నుంచి పెద్ద ఎత్తున యువత టిడిపిలో చేరిక.

-మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని: ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
నంద్యాల నియోజకవర్గంలో " మై ఫస్ట్ ఓట్ ఫర్ ఎన్ఎండి ఫరూక్ సార్ కే" అంటూ యువత పెద్ద ఎత్తున టిడిపిలో చేరిక. టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , శ్యాంసుందర్ గుప్తా ఆధ్వర్యంలో జయకర్ , అమృత్ , రమేష్ , సురేంద్ర , చరణ్ , సురేష్ లతోపాటు దాదాపు 100 మంది యువత మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫరూక్, ఫిరోజ్ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొదటిసారి ఓటు వినియోగించుకునే 18 సంవత్సరాల" యువత" కోసం టీడీపీ తరఫున అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత బాధ్యతగా ఆలోచించి ఓటు వినియోగించుకోవాలని సూచించారు. మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నూతన ఓటర్లకు సూచించారు. అలాగే అందరూ 2024 మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# టీపీడీ హయంలోనే అన్ని వర్గాల అభివృద్ధి జరిగింది.

-నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:
నంద్యాల టౌన్ 3వ వార్డు మైనార్టీ లీడర్ షేక్ అక్రమ్ ఆధ్వర్యంలో షేక్ అస్లాం భాష , దాదాపు 200 కుటుంబాలు పైగా టిడిపిలో జాయిన్ అయ్యారు. రసూల్ భాయ్, షాలు,అబ్దుల్లా, జాకీర్,అలిమ్,మక్బూల్ ఖలీల్ దాదా, ఆరిఫ్ ,అఫ్జల్,రమణ, నాగరాజు, అరుణ,వనిత, భాను, కరీమున్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్ సమక్షంలో టిడిపిలో చేరిక వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫిరోజ్.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ఉపాధి అవకాశాలు కాదు కదా ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమి కొట్టిందన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంతోమంది ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పడం యువతకు ఒక భరోసా కల్పించడం అన్నారు. యువత అంతా ముందుకొచ్చి 2024 మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు (కూటమి అభ్యర్థులు) గెలిపించుకోవాలన్నారు అలాగే నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 3 వార్డు ఇంచార్జ్ ఇక్బాల్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY VARADALA MAHESH PRINTED AT DHARSHINI PRINTERS Door NO 17-2-1/1, D.M. PALLI,WARD 32 VILLAGE, BAPATLA WEST U VILLAGE, BAPATLA MANDAL BAPATLA 522101 GUNTUR DISTRICT ANDHRA PRADESH PUBLISHED AT Door NO 17-2-1/1, DAGGUMALLI VARI PALEM, BAPATLA POST and MANDAL, GUNTUR DISTRICT 522101. ANDHRA PRADESH EDITOR VARADALA MAHESH RNI Reg No APTEL/2022/85794 CELL 9966829276 Mail ID vignanavilekari@gmail.com